प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई-400001
Department of Communication, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai-400001 फोन/Phone: 022- 22660502

आज़ादी का अमृत महोत्सव

21/09/2023

# ది సిటిజెన్స్ సహకార బ్యాంకు లిమిటెడ్ జమ్మూ పై భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆర్థిక పెనాల్టీ విధింపు.

పట్టణ సహకార బ్యాంకులలో పర్యవేక్షక చర్యల విధానములను గురించి భారతీయ రిజర్వ్ బ్యాంకు జారీ చేసిన నిబంధనలను ఉల్లంఘించినందుకు, మరియు బహిర్గత పరిమితులను,చట్టబద్ధమైన ఇతర ఆంక్షలను ఉల్లంఘించినందులకు గాను ది సిటిజెన్స్ సహకార బ్యాంకు లిమిటెడ్ జమ్మూ పై భారతీయ రిజర్వ్ బ్యాంకు, తమ ఉత్తర్వు తేది 22/08/2023 ద్వారారు.6.00 లక్షల (అక్షరాల ఆరు లక్షల రూపాయలు మాత్రమె )జరిమానా విధించినది.

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 47 ఎ(1) (సి) మరియు సెక్షన్ 46(4)( ఐ) మరియు సెక్షన్ 56 ల ద్వారా తమకు సంక్రమించిన అధికారాలకు లోబడి రిజర్వ్ బ్యాంకు ఈ జరిమానా ను విధించడమైనది. చట్టబద్ధముగా పాటించవలసిన ఆదేశాలను పాటించకపోవడము అనే లోపము వలన ఈ చర్య తీసుకోవడము జరిగింది కాని, సదరుబ్యాంకు తమఖాతాదారులతో చేసుకున్న ఒప్పందాలు లేదా లావాదీవీల ప్రామాణికతకు సంబంధించినది కాదు.

## నేపధ్యము

ఈ బ్యాంకు యొక్క 31-03-2022 తేది నాటి ఆర్థిక పరిస్థితి ప్రామాణికముగా రిజర్వ్ బ్యాంకు వారు చట్ట బద్ధ తనిఖీ నిర్వహించారు .ఆ తనిఖీ నివేదికను,ముప్పు(రిస్క్) అంచనాల నివేదిక మరియు తత్సంబంధిత పత్రములను పరిశీలించిన మీదట బహిర్గతమైన అంశాలు(i) భారతీయ రిజర్వ్ బ్యాంకు విడుదల చేసిన పర్యవేక్షక చర్యల విధానములను ఉల్లంఘించి కొత్త రుణాలు మంజూరు చేయుట ,క్యాష్ క్రెడిట్ సౌకర్యమును పరిమితికి మించి అనుమతించుట (ii) వివేచనతో పెట్టిన అంతర బ్యాంకుల స్థూల బహిర్గత పరిమితుల ఉల్లంఘన,మరియు అంతర బ్యాంకుల కౌంటర్ పార్టీ బహిర్గత పరిమితులను ఉల్లంఘించుట.

తదనుగుణంగా,పైన పొందుపరచిన అవకతవకలు జరిగినందులకు గాను భారతీయ రిజర్వు బ్యాంక్ నిబంధనలను ఉల్లంఘించినందులకు కు గాను వివరణ ఇవ్వ వలసినదిగా బ్యాంకు కు నోటీసు ఇవ్వడమైనది.

ఈ బ్యాంకు సమర్పించిన వివరణ పరిశీలించిన మీదట, వ్యక్తిగత మౌఖిక విచారణ లో వాదన విన్నమీదట,రిజర్వు బ్యాంకు వారు సూచించిన చట్టబద్ధమైన ఆదేశాల ఉల్లంఘన జరిగిందని నిర్ధారించుకుని ఈ బ్యాంకు పై ఆర్థిక పరమైన జరిమానాను విధించడమైనది.

**శ్వేత శర్మ**
డిప్యూటి జనరల్ మేనేజర్

**పత్రిక ప్రకటన 2023-2024/954**